నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

శనివారం 7 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 7, 2023 | NALGONDA | పేజీలు PAGES : 12



సూర్యాపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినితో కలిసి టిఫిన్ తింటున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

## గొప్ప మానవీయ పథకం

# సీఎం బ్రేక్ ఫాస్ట్

### ఏ ఒక్కరూ పస్తులు ఉండొద్దన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం

### ఆకలి విలువ తెలిసిన వ్యక్తిగా అనేక పథకాలు అమలు

మధ్య పేజీల్లో..

- విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందులో భాగమే..
- దేశంలో అత్యధిక గురుకులాలు కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ
- బ్రేక్ ఫాస్ట్‌తో విద్యార్థుల కడుపు నింపడమే కాదు.. పనులకు వెళ్లే తల్లులకూ ఆసరా
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2.48 లక్షల విద్యార్థులకు లబ్ధి
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేట జడ్పీహెచ్‌ఎస్‌లో సీఎం అల్పాహార పథకం ప్రారంభం
- ఆయా నియోజకవర్గాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- సంతోషం వ్యక్తం చేసిన విద్యార్థులు

**ఏ ఒక్కరూ పస్తులతో ఉండొద్దన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని, ఆకలి విలువ తెలిసిన వ్యక్తిగా రాష్ట్రంలో ఆయన అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.** ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం అల్పాహారం అందిస్తున్నారని తెలిపారు. సూర్యాపేటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి టిఫిన్ చేశారు. అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం అల్పాహారం విద్యార్థుల కడుపు నింపడమే కాదని, నిత్యం పనులకు వెళ్లే తల్లులకు కూడా ఆసరా అవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ పాలనకు ఈ పథకం నిదర్శనమని తెలిపారు. విద్యార్థుల డ్రాపౌట్స్ తగ్గడానికి, శారీరక, మానసిక ఎదుగుదలకు సీఎం బ్రేక్ ఫాస్ట్ గొప్ప వరమని, దీని ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 2,48,408 మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ఆయా నియోజకవర్గాల్లో ఈ పథకాన్ని ఎమ్మెల్యేలు ప్రారంభించారు. మొదటిరోజు టిఫిన్ చేసిన విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

– సూర్యాపేట, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ)



నల్లగొండ పద్మానగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టిఫిన్ వడ్డిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్



సూర్యాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహితురాలికి టిఫిన్ తినిపిస్తున్న విద్యార్థిని

మధ్య పేజీల్లో..

## ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రచారం షురూ

- చింతలపాలెం మండలం బుగ్గమాధవరంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- హాజరైన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- మరింత అభివృద్ధికి మరోసారి శానంపూడిని గెలిపించండి
- కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మొద్దని పిలుపు : మంత్రి జగదీశ్‌రెడ్డి

8లో..



చింతలపాలెం మండలం బుగ్గమాధవరంలో ఎన్నికల ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

## జిల్లాకు మరో మూడు కొత్త కోర్టులు

- కోదాడలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు
- హుజూర్‌నగర్‌లో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
- మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- బార్ అసోసియేషన్ సభ్యుల హర్షం
- మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

8లో..





హెలిప్యాడ్ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

2లో..

## 10న మిర్యాలగూడకు మంత్రి కేటీఆర్

- పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం
- ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం..
- పర్యవేక్షించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు